క్లుప్తంగా

మండపాకలో వనమహోత్సవం



వాజేడు: మండల పరిధిలోని మండపాక వద్ద జాతీయ రహదారి వెంట వనమహోత్సవంలో భాగంగా అధికారులు శుక్రవారం మొక్కలు నాటారు. మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు మొక్కలను నాటారు. మండల వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలతో శుక్రవారం 27 వేల మొక్కలు నాటించినట్లు ఏపీఓ సత్యేందర్ తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం(కె): వెంకటాపురం, వాజేడు మండలాల మూరుమూల ప్రాంతాల ప్రజలు వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం సీఐ బండారి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. భారీ వర్షాల కారణంగా గోదావరి వరద ఉప్పొంగుతుందని అన్నారు. పశువుల కాపరులు పశువులను మేపడానికి వాగులు దాటకుండా, వరదనీటికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొన్నిచోట్ల వాగులు రోడ్డు, బ్రిడ్జిలు ఎక్కే అవకాశం ఉందని కాలినడక దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున చేపలు పట్టేందుకు ఎవరూ వెళ్లొద్దని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు.

మల్లూర్: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్సై నరేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని అత్యవసర పరిస్థితుల్లో తప్ప గ్రామస్తులు బయటకు రావద్దని సూచించారు. పాత ఇళ్లలో నివాసం ఉండకూడదని, వాగులు, వంకలు దాటకూడదని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో 100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్‌చేయాలని తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

మొగుళ్లపల్లి : మండంలోని రంగాపురం, ఆకినపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శని వారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 11:30 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ ప్రమోద్ తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, రైతులు అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమాచారహక్కు చట్టం కన్వీనర్‌గా విక్రమ్



మొగుళ్లపల్లి : కాసుల పహడ్ గ్రామ యునైటెడ్ ఫోరం ఫర్ సమాచార హక్కు చట్టం కన్వీనర్‌గా సట్ల విక్రమ్‌ను నియమించినట్లు సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షుడు కమలాపురం విజేందర్ తెలిపారు. గ్రామస్థాయిలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతి పాలనకు అడ్డుకట్ట వేసేందుకు ఈచట్టం ఒక ఆయుధంగా పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మండల శాఖ అధ్యక్షుడికి, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

యూనియన్ బ్యాంకులో షార్ట్ సర్క్యూట్

కాళేశ్వరం : గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కాళేశ్వరంలోని యూనియన్ బ్యాంకులో షార్ట్ సర్క్యూట్ అయినట్లు తెలిసింది. దీంతో శుక్రవారం బ్యాంకు సేవలు నిలిచిపోయాయి. బ్యాంకులో ఎక్కడ పట్టుకున్నా ఎర్త్ రావడంతో బ్యాంకు సేవలను సిబ్బంది నిలిపివేశారు. బ్యాంకు శిథిలావస్థకు చేరడంతో వరదనీరు స్లాబ్, గోడల నుంచి ఉరుస్తున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు తెలిసింది. ఈ విషయమై బ్యాంకు సిబ్బంది ఎవరూ స్పందించడం లేదు.

అనారోగ్యంతో ఏఎన్ఎం మృతి

మహాముత్తారం : మండలంలోని బోర్లగూడెంలో గత కొన్నేళ్ల నుంచి రెండో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న ముత్తక్క(53) శుక్రవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ముత్తక్క గత కొన్ని నెలల నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతోంది. శుక్రవారం మహాదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో గుండెనొప్పి రావడంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

రుణమాఫీతో సంబురాలు

ములుగు : ఇచ్చిన మాటకు కట్టుబడి మొదటి విడతలో భాగంగా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేసిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటానికి మండలంలోని జాకారం గ్రామ రైతులు, పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ క్రీడాప్రాంగణం ఎదుట శుక్రవారం పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచుకుంటూ, బాణసంచా కాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. రైతులకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని రైతులు అన్నారు. కార్యక్రమంలో జాకారం గ్రామశాఖ అధ్యక్షుడు ఎండీ.లాల్‌పాషా, ముదాం వేణు, గండ్రత్ ప్రవీణ్, మంతుర్తి కుమార్, సామల శ్రీను, ఎల్ శ్రీను, జానీ, రవి, శంకర్, భాగ్య, రాజు, రమేశ్, తిరుపతి పాల్గొన్నారు.



ములుగు: జాకారంలో సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు, రైతులు

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

ములుగు రూరల్ : రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జంగాలపల్లి వద్ద రుణమాఫీ పథకంలో రైతులకు లక్షలోపు రుణమాఫీ అయిన రైతులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ కార్పొరేట్ సంస్థలను పెంచి పోషిస్తుందని అన్నారు. రుణాలు ఎగవేతదారులకు కేంద్ర ప్రభుత్వం అప్పులు మాఫీ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రుద్రోజు జగన్నాథం, నాగరాజు, రతన్, రఘు, సది, భగవాన్‌రెడ్డి, భిక్షపతి, కుమార్, మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



ములుగు రూరల్ : జంగాలపల్లిలో..



గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతుల పంట రుణాలు మాఫీ సందర్భంగా రైతులు, పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ హాజరై మాట్లాడారు. అనంతరం రైతులు, పార్టీ నాయకులు కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

● ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లిలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో డ్రెయినేజీల్లో నీరు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారాయి. ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న డ్రెయినేజీ శుభ్రంగా లేక దుర్వాసన వెదజల్లుతుంది. దోమలు వృద్ధి చెంది ప్రజలు డెంగీ, మలేరియా జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు పంచాయతీ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తా చెదారం

ఉన్నతాధికారులు స్పందించి పారిశుద్ధ్యంపై దృష్టి సారించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

‘రైతుభరోసా’ను అమలు చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం

ములుగు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పథకాన్ని అమలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గాదం కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలోపు రుణాలు తీసుకున్న రైతులు 40 లక్షల మంది ఉండగా 11 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకుంటున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం రైతు బంధు జూన్ నెలలో రైతుల ఖాతాల్లో జమ చేస్తే పంటలు సాగు చేస్తున్న రైతులకు ఇప్పటికీ రైతు పెట్టుబడి సాయం అందలేదని అన్నారు. రైతులకు నిబంధనలు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణాకర్, రవీంద్రాచారి, రాయంచు నాగరాజు, రాజ్‌కుమార్, సమ్మిలాల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ములుగు రూరల్ : మండలంలోని కాన్నాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు మేకల కుమార్ తల్లి సమ్మక్క, శ్రీనగర్ గ్రామ మాజీ సర్పంచ్ తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు పరామర్శించారు. శుక్రవారం బాధిత కుటుంబాలకు రూ. 5 వేల ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, గై అశోక్, ప్రదీప్‌రావు, భూక్య జంపన్న, భాస్కర్, సత్యనారాయణరావు, మాజీ సర్పంచ్ రవీందర్, స్వామిరావు, అమర్‌సింగ్, ఓదెలు, శంకర్, భిక్షపతి, తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు

విద్యుదాఘాతంతో గేదె మృతి



చిట్యాల: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని జడలపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు పోగు భద్రయ్య క థనం ప్రకారం.. రోజువారి మాదిరిగానే గేదె మే తకు వెళ్లింది. ఈ క్రమంలో ఇటీవల గాలిదూమారంతో పాటు భారీ వర్షం కురవడంతో గ్రామ శివా రులో విద్యుత్ వైరు తెగిపోయింది. దీంతో అటుగా వెళ్లిన గేదె విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. దీని విలువ రూ.85 వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

రేగొండ: యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, జీవితాలను పాడు చేసుకోవద్దని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగ్గయ్యపేట ప్రధానోపాధ్యాయుడు ఒంటేరు చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం జగ్గయ్యపేట పాఠశాల ఆవరణలో రేగొండ పోలీస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్సైలు ఓంపాల్, రవీందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్థాలు చాక్లెట్, బిస్కెట్ రూపంలో అమ్ముతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని వీటి పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అప్రమత్తం చేయాలన్నారు. మాదకద్రవ్యాల రవాణాపై పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉందని, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎస్సైలు ఓంపాల్, రవీందర్‌రెడ్డి

పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

కాటారం: రెండున్నరేళ్లలోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు కోరారు. మండలంలోని ఒడిపిలవంచ జీపీ పరిధిలోని అల్లీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ ముస్కుల శ్రీలత ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మమాట-అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ చేతుల మీదుగా రెండున్నర సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం, ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రీస్కూల్ విద్య అందించడంతో పా టు బాలింతలు, గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వీణ, ఆర్ఐ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి అపర్ణ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు అన్నప్రాసన చేయిస్తున్న తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ములుగు: సీజనల్ సమయంలో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శి రమాదేవి సూచించారు. ఈ మేరకు డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని జాకారంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజ లను అప్రమత్తం చేశారు. పల్లె దవాఖానా ఎంఎల్‌హెచ్‌పీ జితేందర్‌తో కలిసి ఇంటింటా తిరుగుతూ చెత్తాచెదారం లేకుండా చూడాలని సూచనలు చే శారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేస్తున్న ట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం, చిన్నారుల పుట్టినరోజు, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు భూక్య తిరుమల, తుమ్మల సు జాత, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, కవి, ఆశ కార్యకర్తలు ఎస్కే నసీమా, రజిత పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ నాగరాణి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో డాక్టర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. అలాగే డాక్టర్ నాగరాణి ఇస్సిపేటలో డ్రైడే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురిసినందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలని, వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఒక వేళ నీరు నిల్వ ఉన్నట్లయితే ఆయిల్ బాల్స్ వేసుకోవాలని పేర్కొన్నారు. ఇంటి చుట్టు డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు ,పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పాత కుండలు మొదలగు వాటిలో నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిని తీసివేయాలని, దోమలు పెరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎల్లారెడ్డిపల్లిలో వైద్య శిబిరంలో 55 మందికి పరీక్షలు చేసి మూడు రక్త నమూనాలు తీసి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. ప్రతి పేషెంట్‌కి షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, సునీత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



టేకుమట్ల : వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది



ములుగు : నీటి నిల్వలపై అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి రమాదేవి



మొగుళ్లపల్లి: ఇస్సిపేటలో డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నాగరాణి

నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి

టేకుమట్ల: పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని మండల వైద్యాధికారిణి ఆశాజ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవపురంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 110 మందిని పరీక్షించి, ముగ్గురి రక్తనమునాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న తరుణంలో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలన్నారు. చిట్యాల సబ్ యూనిట్ అధికారి అలీం, ఎచ్ఈఓ జమలుద్దీన్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏఎన్ఎంలు రాజేశ్వరి, రేణుక ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



మల్హర్ : ప్రవీణ్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

మల్హర్ : మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన తిప్పని ప్రవీణ్ అకాల మరణం పొందగా తోటి పదో తరగతి మిత్రులు శుక్రవారం ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.15వేల ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో ఉదయ్, బూడిద సతీష్, ఈర్ల రవి పాల్గొన్నారు.

రేగొండ : మండల కేంద్రానికి చెందిన కొలేపాక సంపత్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని రేగొండ టౌన్ ప్రెసిడెంట్ కొలేపాక భిక్షపతి పరామర్శించి, రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేశాడు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు ఏనుగు లింగారెడ్డి, చంద్రకర్‌రెడ్డి, ప్రశాంత్, రమేష్, చందు ఉన్నారు.

బిల్డింగ్ సౌకర్యం కల్పించాలి

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కాలేజీ వి ద్యార్థులకు బిల్డింగ్ సౌకర్యం కల్పించాలని భా రత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన కాలేజీకి ఇప్పటి వరకు బిల్డింగ్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారని అన్నారు. మండలంలోని వివిధ స్కూళ్లలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పోడి అశోక్, సాయి, చందు, మల్లికార్జున్, లక్ష్మణ్, వంశీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఎల్ రవి

రేపు శిక్షణ తరగతులు

కాళేశ్వరం: ఈనెల 21న పెద్దపల్లిలో జరుగబోయే ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు మేరుగు లక్ష్మణ్ తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని మహాదేవపూర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. శిక్షణకు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

గణపురం : మండలంలోని చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మొరంగడ్డ వద్ద పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. చెల్పూరు శివారుగడ్డ వద్ద శుక్రవారం పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాడుల్లో వారి నుంచి రూ. 5,200 నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దుకాణాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి



ఎంపీడీఓ రామకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న చిరువ్యాపారులు

ములుగు రూరల్ : మల్లంపల్లిలో జాతీయ రహదారి పక్కన చిరువ్యాపారుల దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని వ్యాపారులు కోరారు. శుక్రవారం ఎంపీడీఓ రామకృష్ణకు వినతిపత్రం అందించారు.వారు మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన వ్యాపారులకు డబ్బాల ఏర్పాటుతో గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని అన్నారు. జాతీయ రహదారి విస్తరణతో వ్యాపారాలు చేసుకునే వీలులేకుండా ఉందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి పోలు రాజు, వ్యాపారులు ఉన్నారు.

నిల్వ నీరు తొలగింపు



వాజేడు: మండలంలోని రామాలయం, శివాలయం వీధిలో నిల్వ ఉన్న నీటిని శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. సంత సెంటర్ వద్ద తూములో ఖాళీ సిమెంట్ బస్తాలు అడ్డుపడటంతో వర్షం నీరు బయటకు వెళ్లడం లేదు. దీంతో నివాసాల మధ్యన భారీ ఎత్తున నీరు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న జీపీ సిబ్బంది తూములను శుభ్రం చేసి వర్షం నీటిని బయటకు పంపించారు.